# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

## - తల్లాడ మండల కేంద్రంలో సంబరాలు



తల్లాడ, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త):తల్లాడ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుని, సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని అన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా రైతులకు పెద్దపీట వేస్తూ, రుణమాఫీ మహోత్తర కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వర్ రావు కె.వి, దగ్గుల రఘుపతి రెడ్డి, కుమ్మినేని ప్రభాకర్ రావు, దీవేల కృష్ణయ్య, అనుమోలు బుద్ధిసాగర్, పగడాల లచ్చిరెడ్డి, వేమీరెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్, గోపిషెట్టి వెంకటేశ్వర్లు, దగ్గుల నాగిరెడ్డి, దుండేటి కేశవరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, తూము వీరభద్రరావు, గణేశుల రవి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, పొన్నం కృష్ణయ్య, పస్తాం మద్దిరామయ్య, మోకర ప్రసాద్, యుగంధర్, బండి బాలశౌరి, సూదా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులకు అన్న వితరణ



మధిర, నవంబర్ 15 (జర్నలిస్ట్ వార్త): మధిర నియోజకవర్గం నందిగామకు చెందిన కర్రి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు కార్తీక పౌర్ణమి సందర్భంగా దివ్యాంగులకు శుక్రవారం అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవా సదనములోని మానసిక దివ్యాంగులుముందస్తుగా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులందరికీ కార్తిక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండగ పూట అన్న వితరణ చేసి, ఆకలి తీర్చి, సేవాభావం కలిగిన వారికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు, మానసిక దివ్యాంగులు, ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# మహా అన్నదానానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం


## : నారపోగు వెంకటేశ్వర్లు



తల్లాడ, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని క్రిష్టాపురంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి శుక్రవారం నారపోగు వెంకటేశ్వర్లు భారీ విరాళం అందించారు. గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకటేశ్వర్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రధాన అనుచరుడుగా మంచి గుర్తింపు ఉంది. ఆయన అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో భాగంగా మహా అన్నదానానికి 50 వేల రూపాయలు అందించారు. ఈ మేరకు నగదును అయ్యప్ప భక్తుల బృందానికి అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, స్వాములకు సేవా కార్యక్రమాలు చేయటం పూర్వజన్మ సుకృతమన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. నగదును అందించిన వెంకటేశ్వర్లుకు అయ్యప్ప భక్త బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాలభైరవ ఆలయాన్ని సందర్శించిన నాగసాదు అఘోరి

## - ఆలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక ప్రజలు



వర్ధన్నపేట, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాలభైరవ ఆలయాన్ని శుక్రవారం నాగసాధు అఘోరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల సందర్శనలో భాగంగా వారు ప్రతి పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తున్నట్లు తెలిపారు. ఇల్లంద గ్రామంలోని కాలభైరవ ఆలయానికి చెందిన పూజారి ఆహ్వానం మేరకు కార్తీక పౌర్ణమి సందర్భంగా కాల భైరవుని ఆలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. అఘోర వచ్చిందన్న సమాచారం మేరకు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై వారిని దర్శించుకున్నారు.

# మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో వర్ధన్నపేట నేతలు

## - బిజెపి అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం







హైదారాబాద్, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త): మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం 3 సార్లు హ్యాట్రిక్ గా గెలిచినా హింగన్ ఘాట్ నియోజకవర్గం అభ్యర్థి సమీర్ కునావర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావుతో పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం గురునానాక్ జయంతి సందర్భంగా పంజాబీ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన శిబిరం, రక్తదాన శిబిరన్ని సందర్శించినట్లు తెలిపారు.

మహారాష్ట్రలో 5 గ్యారంటీలతో కాంగ్రెస్ మరో మోసానికి తెర లేపిందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే, నట్టేట మునుగుడే, దీనికి ప్రత్యేక సాక్షం తెలంగాణ రాష్ట్రమే, కర్ణాటక రాష్ట్ర ప్రజలు అందుకు సాక్ష్యమని ప్రచారం చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల దగ్గరకు వెళ్లి మోదీ యొక్క అభివృద్ధి, పరిపాలన, కేంద్ర పథకాలను వివరిస్తుంటే ప్రజలు ఆకర్షితులై స్వచ్చందంగా స్వాగతిస్తున్నారని వివరించారు. ప్రపంచ దేశాలే ప్రస్తుతం భారత దేశం వైపే చూసేలా ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి చేసారని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుడిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ కీర్తించబడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రచారంలో వారి వెంట గాడిపెల్లి రాజేశ్వర్ రావు, హింగన్ ఘాట్ నియోజకవర్గ, వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

# 21న, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధర్మయుద్ధం

## - ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయాలి - బిర్రు మహేందర్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు



వరంగల్ బ్యూరో, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కేంద్రం ప్రతాప్ నగర్ లోని అంబేద్కర్ భవన్ లో వరంగల్ మండల కమిటీ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ, నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను వివరించి, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత ఏబీసిడి వర్గీకరణను భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటగా అమలు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అవసరమైతే ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి, వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో చెప్పడం జరిగిందన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పును ఇచ్చి నాలుగు నెలలు గడిచినా, ఎస్సీ వర్గీకరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడక పోవడం మాదిగ జాతిపై చిత్తశుద్ధి లేదని, రేవంత్ రెడ్డి సర్కారు కపట ప్రేమ చూపిస్తుందని మాట్లాడారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అతిపెద్ద పోరాటానికి శ్రీకారం చుడతామని రేవంత్ రెడ్డి సర్కార్ పై యుద్ధం చేస్తాం, ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. రానున్న రోజులలో ప్రతీ గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణం చేసి, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మంది మాదిగలతో ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ యువసేన వరంగల్ మండల కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లాస్థాయి నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ లో పర్యటించనున్న ముఖ్యమంత్రి

## - ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్లు, పోలీస్ కమిషనర్







వరంగల్ బ్యూరో, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త): ఈ నెల 19వ, తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా దేవి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానంతో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీని కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ పరిశీలించారు. పర్యటన ఏర్పాట్లపై సంబందిత అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ, కుడా, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం

తల్లాడ, నవంబర్ 15,(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండల కేంద్రంలోని ఆర్, బి, గార్డెన్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయల రాము స్వామి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమ అనంతరం నియమ నిష్ఠలతో అతి పవిత్రమైన అయ్యప్ప మాలధారణ చేపట్టిన స్వాములకు అడగకుండానే అన్నదానం చేసిన మంత్రి తుమ్మల, కార్య సాధకులు రాము స్వామితో పాటు వారి, వారి కుటుంబ సభ్యులంతా స్వామివారి ఆశీస్సులు కలిగి, ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.



